అభినవసరస్వతి

యిది మాసపత్రిక
అష్టావధాని జనపాటి పట్టాభిరామశాస్త్రిచేఁ
బ్రచురింపఁబడుచున్నది.
గుంటూరుజిల్లా, పల్నాడుతాలూకా, జానపాడు.

సంపుటము 7 | 1915 డిశంబరు | సంచిక 12

విషయములు.

చందానిర్ణయము సంవత్సరమునకు

ప్రధానపోషకులకు రు 25 0 0 సహాయులకు రు 5 0 0
పోషకులకు — రు 10 0 0 చందాదారులకు 2 0 0

చంద్రికాముద్రాక్షరశాల, గుంటూరు.

Printed at the Chandrika Press, Guntur
and published at Janapadu, by the Editor, Ashtavadhani
Janapati Pattabhirama Sastry.

ప్రధానపోషకులు

1 శ్రీ శ్రీ జగద్గురుపుష్పగిరిస్వాములవారు

పోషకులు.

1 రాజా నారయప్పారావు, సింహాద్రప్పారావు బహాదరు జమీందారులు, నూజవీడు

2 రాజా వెంకటాద్రి అప్పారావు బహాదరు జమీందారుగారు, నూజవీడు.

3 రాజా వాసిరెడ్డిచంద్రమౌళీశ్వరప్రసాదు బహాదరుమన్నెసుల్తాన్ జమీందారుగారు ము, క్త్యాల

4 అల్లాడి లక్ష్మణరావుగారు కరణము బంగపల్లి

5 రామసింగుగారు నెల్లుట్ల షాపురపు సంస్థానము మేనేజరు నెల్లుట్ల

6 రంగావఝ్ఝుల హనుమయ్యగారు జిల్లాకోర్టువకీలు గుంటూరు.

7 తాడేపల్లి లక్ష్మీనరసింహారావుగారు మక్తాదారు చోల్లేరు.

8 అనంతరెడ్డి దేశాయిగారు పోతారెడ్డిపేట

9 గూడూరు వీరసాంబశివరావుసర్దేశపాండ్యాగారు, మాలెకొండూరు

సహాయులు.

1 బీరకాయల రామారావు దేశముఖుగారు రాయగిరి

2 పరాంకుశం శేషాచార్యులుగారు యాదగిరి

3 నరసింహాచార్యులుగారు-పట్వారీ-కొలనుపల్లి

4 కొల్లకొండ హనుమంతరెడ్డిగారు కోలంపల్లి రాసేగదారు, యల్లారెడ్డిపల్లె.

5 వెంకట నారసింహారెడ్డి దేశముఖుగారు-మిషిదొడ్డి

6 మెదకు శేషారావు దేశముఖుగారు, నల్లబల్లి

7 బాకరాజు పరాంకుశరావు దేశముఖుగారు, యాడవరము.

8 కుప్పా శంకరశాస్త్రిగారు, చివటూరు

9 హేజీబు వెంకటరామారావుగారు వకీలు సిరిసిళ్ళ

10 నరసింహారెడ్డి దేశాయిగారు, కొసగబాద

11 కాకుమాను హనుమయ్యగారు నర్సారావుపేట

12 తంగెడ నరసింహారావుగారు, కరణం, మోజణంపాడు.

అభినవసరస్వతి.

సంపుట 7 { జానపాడు. రాక్షస సం॥ మార్గశీర్షమాసము } సంచిక 12

స్వవిషయము.

ఈ నెలతో మా పత్రికాబాల యేడేండ్లు నిండినవికాని యీమెయానందము మాత్రమేడవసంఖ్యకుఁ దగినట్లుగానేయున్నయది. ఏమని చెప్పుకొందుము. చెప్పుకొన్న సిగ్గులచేటే కానియూరయువారెవరు- చందాలుపంపక యనాదరముచూపెడివారి మదికేయెఱుక. మామదికేయెఱుక. కానిండు చేయఁదగినయత్నము చేయుచున్న శ్రియఃపతికిఁ జిర కాలమునకేని కరుణరాకపోదు. ఇదియిట్లుండ నీజర్మనులయుద్ధముకూడ మా గ్రహచారముచాలకయే తటస్థించె, కడకుఁ గాకితమునకే కఱవయ్యె. ఎక్కువఖరీదుపెట్టినను నెన్నాళ్లకో లంభిపదయ్యె "విపదో విపద స్సంపదస్సంపద మనువర్తంతే" యనురీతి నన్నివిపత్తులు నొక్కమాఱె సిద్ధమైనవి- అందువలన నేయింత కాలవిలంబము మీఁదఁ బత్రిక వెలువడవలసి వచ్చుచున్నది. చదువరులారా! కనుక క్షమింపుఁడు. చందాలుపంపనివార లిప్పటికేని పంపుఁడు. పదికాలములపాటు పత్రిక సాఁగనీయుఁడు. దయయుంచుఁడు. చిత్తగించుఁడు.

యాదగిరి.

ఇది నిజాంరాజ్యమందలి నల్లగొండజిల్లా భువనగిరితాలూకాలోని యొక చిన్న పర్వతము. ఇందు లక్ష్మీనరసింహమూర్తి స్వయంవ్యక్తమై యనవరతోత్సవంబుల నార్తుల యభీష్టంబులొసంగుచు నలరారుచున్నయది. ఈ స్వామికి యల్లమందకోటీశ్వరునికివలె భక్తజనార్పితంబులగు బహుకోటిపాయనంబులతే నిత్యనైవేద్యదీపారాధనకల్యాణోత్సవాదులకు నిజధనముగాని మడిమాన్యము లిసుమంతైనను గానరావు. అయినను భక్తులు పలుమంది సేవించి ధన మర్పించుచునేయుండుటవలన నేమాత్రముకొఱంతలేకయిది యొకసంస్థానప్రాయమై యలరారుచున్నయది. క్షేత్రపాత్రములులేక కేవలము భక్తులవలననే బహుద్రవ్యమార్జించుచు మహైశ్వర్యమునవర్తిలెడి యర్చాలలో నిదియొకటి- అట్లైనను నచ్చటిధర్మకర్తలు కోటప్పకొండధర్మకర్తలవలెఁ గాక హుమ్నాబాదాధర్మకర్తలవలెఁ గీర్తిసాధకములైన సత్కార్యము లాచరించుచు దిక్కుదిక్కుల ప్రజలకును దివ్యకృపను వృద్ధిఁబొందించుచున్నారు. విశిష్టాద్వైతులగు పరాంకుశం శేషాచార్యులనువార లిచ్చటి ధర్మకర్తృత్వాది సర్వాధిపత్యములు వహించియున్నారు. వీరియాధిపత్యమేర్పడినప్పటినుండియు నచ్చట నేఁటేట మార్గశీర్షపూర్ణిమకు మహోత్సవ మాచరింపఁబడుచు విద్యాభివృద్ధికరములైన పనులుకూడఁ జాల జరుగుచున్నయవి. ఇచ్చట వేదశాస్త్రగానాభినయాదికలావిదులెల్లరును దమతమవిద్యాపాటవముం జూపి యర్హసత్కారము లందుచుందురు. విద్వద్గౌరవమంతయు ధర్మకర్త

తనయందుంచుకొనక తచ్ఛాస్త్రప్రవీణులగు పండితుల నైదుగురిని నియమించి తత్తదక్షి కారానుగుణములగు తరగతులు వారిచేతనే యేర్పఱుపించి యా యా తరగతులకు నియ మించినదని వ్యాసంగుచు నిత్యాద్యుత్సవకర్తలకు సమగ్రప్రదర్శకుండై యున్నవాఁ డు-ఇత్యాది క్షేత్రచరిత్రలు వినియున్న దేవతానిమిత్తముగవచ్చు సర్వస్వమున్ స్వోదర పూరణమునకు వినియోగించు జమీందారుల మనుకొను తత్తద్ధర్మకర్తలు యాత్రికుల సౌకర్యార్థములగు పనులనేని నెరవేర్చి సద్యశము నార్జింతురుగాక-

బ్రహ్మసత్రము.

శ్లో॥ అస్మిన్ వరంగల్లునగరే ప్రతీత మావత్సరం సాధు నివర్తితంచ ఏతన్మహా కార్య
మహో నకేషాం భవత్యహో స్తోత్రపదం ధరిత్ర్యాం

సీ॥ వేదవేదాంగ సమ్మోదపారాయణాద్భుతచిత్తులైన పండితులతోడ
నిర్ణయప్రచయ విస్తీర్ణపూర్వాచార మహితులైనట్టి బ్రాహ్మణులతోడ
స్వరమేళ నామాత్ర పరవశీకృత బుధప్రవరులైనట్టి గాయకులతోడ
అర్ధనారీశ్వర స్వర్థాభరూప భాస్వరశీలురైన దంపతులతోడ
సంబరముగొల్పు నన్నదానంబుతోడ, పావనంబైన శ్రీహరిభజనతోడ
నాసమంబును వెల్గొందినట్టియట్టి బ్రహ్మసత్రంబు గనుగొను భాగ్యమొదవె

చం॥ అకలుషచిత్తయై విబుధులౌనని మెచ్చఁగ బ్రహ్మసత్ర మిం
చుకయును లోటులేని పరిశోధనచే నెరవేర్చి యెంతయున్
సుకృతవిశేషరూపమున శోభిలుచుండెడి మావరాంబకున్
సకలమనోరథంబులు వెసన్ బరమేశ్వరుఁ డిచ్చుఁగావుతన్

ఉ॥ ఆరసి భక్తితోడుత వయస్మయొనర్చెడి బ్రహ్మసత్రమిం
దారసి లోపముల్ గలుగనట్లు పయింబయి మాచుచుండు నా
కారపు వేంకయాఖ్యుని ప్రకారము నాతని లమ్ముఁడైన మహో
న్నాగత(జూపు) చెన్నయవిధానము సన్నుతికెక్కకుండునే॥

ఉ॥ ఆర్యులు రామకృష్ణముఖులైన బుధోత్తము లెంతయేని యౌ
దార్యముతోడ భాష్యముల కర్థములన్ వివరించి చెప్పఁ జా
తుర్యముఁ గల్గికొందఱు బుధుల్ వినుతింపఁ బురాణముల్ కడున్
ధైర్యము నొవచింప నవధానులుకొందఱు వేదపాఠకం
కర్యములం బొనర్ప హరిగాథలుకొందఱు సెప్ప నిట్టి స
త్కార్యము బ్రహ్మసత్రము నఖండముగా నెరవేర్చినట్టి యీ
యార్యవరాంబకింకఁ బరమందుఁ బయందు వర మొసంగుతన్ ॥

పిసుపాటి చిదంబరశాస్త్రి. శతావధాని

—• కలకంఠముల దూషించుట. •—

క॥ ఏకగ్రీవంబుగ మా। రాకాచంద్రాస్యఁ జూచి రహి నిన్నాళ్లో
ప్రోకతనఁబరియు నిప్పుడు। పైకము! నీకౌనె గోల బాధింపంగన్॥ 237

తే॥ కన్ను లెఱ్ఱగఁ జేసుక కనలి విసపుఁ
గూఁత చెవులందుఁ జలుకుచుఁ గొమ్మపైని
బడు మింతైన లేక తాపంబొనర్ప
అకటకట! మీకుఁ దప్పునె యో పికకులంబ!" 238

వ॥ అని వనప్రియంబుల నప్రియవచనంబుల నిందించి యిందిం
దిరవిసిలచికుర దిక్కుమొగంబై నెచ్చెలి ప్రియవాక్యంబుల ధైర్యంబు
దెలుపుచు నిట్లనియె, 239

సీ॥ "ఒకకుతుకయి కూడియుండితిగాక నీ
పేరు చెప్పినఁ బాయుఁ బికచయంబు
కన్నులఁగప్పక గారవించితిగాక
ముక్కుచిట్లించినఁ జొక్కుఁదేంట్లు
ప్రాణపదంబుగాఁ బరఁగిచూచితిగాక
లోనెట్టుగాఁడు గంధానిలుండు
మోహమూటమునిశంబుఁ బూనితిగాక నీ
త్రోవరాఁగలఁడె యాతోఁగలఱేఁడు
కాన భయమేల చెలి! కలకంఠములకు
కొమ్మ! తలఁగంగ నేల యీతుమ్మెదలకు
బాల! లోఁగంగ నేల ప్రభంజనునకు
(సకియ! భయమంద నేల యాశశధరునకు). 240

వ॥ అదియునుంగాక 241

సీ॥ ఉరమందు సతతంబు గురులింగధారియై
హరశిరస్సులఁ బాయఁ డంబుజారి

రాజతాగారోహారమణీయధృతిగాంచి
సలకంఠఖ్యాతి నెగడెనమ్మ
గళమున బిసముగ్ఁ లలి భద్రగతులచే
నలరారెనేఁ బ్రౌఢ హంసకులము
మొనసి మహాకాలమూర్తియై మధుకర
వృత్తిఁ జేనొప్పారె మత్తభృంగి
గరిమ బహిరంతరవ్యాప్తిఁ బరఁగిచాల
మహితసారంగధరలీల మసలెగాలి
యిట్టిపిరలువడిఁ జుట్టుముట్టుకొనిన
నతనుధాటికిభయమందకమ్మ కొమ్మ!" 242

వ॥ అనపలికెనయ్యెడ, 243

ఉ॥ ఆలలనాలలామ నలినాహితమండలసాంద్రచంద్రికా
జాలదవాగ్నికోర్వక నిశామణిశీతఁ బొగుడించు మోముసఁ
జేలచెఱంగుహస్తమును జేర్చి ఘనంబుగ నిట్టూర్చెఁ బ్రోజ్వల
ద్బాలరసాలసాలనవపల్లవఖాదనకోకిలాంగ్భటిక్. 244

క॥ అప్పుడుసఖియలుకన్నియఁదప్పకకౌఁగిటను జేర్చి తగ్గ నోద్యన్మతిం
పొప్పుగఁ జెప్పమనిట్లని "రప్పా! ఇటుదుఃఖమొంద నర్హంబగునే. 245

సీ॥ నిబ్బరంబగుగబ్బిగుబ్బజక్కవలూన
వదనాబ్జబింబముఁ బాపకమ్మ!
అలరారుకెమ్మోవితలిరాకుపై నుష్ణ
నిశ్వాసపవనంబు నింపకమ్మ!
జగిఁగుల్కు నిద్దంపుఁజెక్కుటద్దములపై
రహిఁ బాఱెఁ గన్నీరు రాల్పకమ్మ!
పొలుపొందు నేత్రాబ్జములమీఁదఁ జికురంపుఁ
జీఁకటుల్ చేరంగఁ జేయకమ్మ!

వనజదళనేత్ర! ఘనతనున్నట్టి మునికి
సలఘుపరితాపశిఖిని బైఁగొలుపకమ్మ!
అమ్మ! విహితమ్ముధృతిచెడి యాలమేలింప
సందట్టిధైర్యంబు దెలుపంగ నెవ్వరమ్మ! 246

ఉ॥ ఏటికినింతవంత తరుణీ! ధరణీధవరత్న మొప్పి ని
చ్చోటికి నేగుదెంచి నిను సుస్థిరతం దగఁగాఁగవింతు, నీ
వాటము లేక మేల్పిరులనొందెద నేటికిఁ గుందెదమ్మ! నా
మాటయె వేదవాక్యముగ మానక నమ్ముఁగదమ్మ! నమ్మరీ". 247

—♦ విష్ణుమూర్తివర్ణన ♦—

వ॥ అని బహువిధంబుల నూరడింపుచుండి రప్పు డత్యద్భుతంబును ననంతకల్యాణంబు నపారకౌతూహలంబు నస్తోకాభిరామవిభవంబును గనంబడె శంఖచక్రచంద్రధ్వజశతపత్రాతపత్రకలశప్రముఖనానావిధభాగ్యలక్షణలక్షితానూన్యమణిమంజుమంజీరపుంజసింజానినాద విలసచ్చరణకమలయుగళంబును దశదిశాననకాశసాంద్రసాంద్రచంద్రికాపాథోధప్రబాభాసురధవళచ్ఛవిచ్ఛటాధురంధరతారకాదారకోమలపదనఖమండలంబును బాచబాణాంచత్పాటీరశంకాకరజంఘాద్వయంబును గటిస్థలసంఘటితహాటకవసనశోభాప్రచ్ఛన్నశుంభచ్చాతకుంభరంభాస్తంభసంరంభవిస్రంభత్రిభువనోద్దండచండబిరుదాంకమకరాంకవిభ్రమకళాసంపాదకాంభంగరంగనోన్మహానాంగశృంగారసారపారవధూయూథనాయికకోపచింతోర్వశీనామపర్వశర్వరీనాయకముఖీజనస్థోరుయుగళంబును బ్రవేష్టితపద్మరాగాద్యనర్ఘవినూత్నరత్నఖచితకార్తస్వరమేఖలాగుణఘంటికాఘణఘణధ్వానవిరాజమానకటిస్థలంబును జతుర్దశభువననిర్మాణవిశేషవిచక్షణాక్షీణపవిత్రచరిత్ర దాత్మజనభాగధేయసమాశ్రయశతపత్రమిత్రామిత్రనేత్రయుగయుగపద్వికచావికచసాపద్రుచిరప్రచురరుచినిచయసమీచీనకంబుబింబోకలలితబంధురసుగంధపరిలుబ్ధహార్దోత్కర్షరంగద్భృంగీసంగీతభంగీసాంగళ్యధురంధరధవళార విందసుందరావర్తాయ

శోగ్గంభీరనాభీవివరుండును గాంగదభంగతరంగవిభంగకృత్త్రివళీవ్యాళీ ఘటకంఠీరవోత్కంఠాలుంఠనావలగ్నుండును నగనగరఖగమృగీభుజగవన నదనదీనదీనలానలానిలదనుజ మనుజమార్తాండకాండజద్వీపన్మండలా ఖండలకుండలికుండలపుండరీకభవాద్యనంతకోటిబ్రహ్మాండభాండపిచండి లుండును సౌధసాధ్వీధిరాజన్యకన్యకాపయోధరధరస్థలపరిలిప్తఘుమ ఘుమాయమానసారఘనసార గంధసారకుంకుమసంకుమదపంకిలశ్రీవ త్సలాంఛనాంచదచ్ఛచ్ఛవిచ్ఛటాపటలజటిలపటుతరోద్యన్ముక్తాహారవి డంబమానవిశాలవక్షుండును విసీలసీలమణిఖచితకంకణవలయముద్రి కాభరణోల్లసన్మయూఖపుంజసమంజసనిజభజనానురాగ జనాభయప్ర దానప్రశస్తహస్తకముండును సమస్తవసుంధరాధురంధరోద్దండవే దండశుండాదండదీర్ఘతరాజానుబాహార్గళచతుష్టయుండును సింధురా డ్బాలికాకేళికాడోలికారాజద్వనమాలికా సంరూఢగాఢభాస్వత్తేజోవి రాజమానకౌస్తుభరత్నాలంబిత్రిరేఖాయుక్తకంబుకంధరుండును రాజ కీరచంచూపుటప్రణీతపరిపక్వబింబఫలప్రతిబింబాయమాణాధరోష్ఠుండును జం చత్కాంచనసన్ప్రజిప్రసూనప్రతిమాననాసాపుటుండును నఖండలమణికుం డలఘృణిమండలమండితగండస్థలుండును శ్రీకారవర్ణధిక్కరణనిపుణ శ్రోత్రయుగళుండును భక్తజనసంరక్షణాక్షీణకరుణాకటాక్షవీక్షణాం చత్ప్రభాతసమయసమున్నిద్రసహస్రపత్రపత్రజైత్రాకర్ణాంతాయత నే త్రుండును కుసుమశరాసనప్రహసనసుందర భ్రూలతాద్వితయుండును బంధురపరిమిళితలలితమృగమదతిలకరేఖాలంకృతఫాలఫలకుండును ని స్తంద్రసాంద్రచంద్రికాప్రకాశమానశరద్రాకానిశాకరమండలోపమాన మందహాసకందళితసుందరవదనారవిందుండును నుభయపార్శ్వసమా యత్తవైమానికచామరగ్రాహిణీమణికంకణక్రేంకారసంకులారావసంక లితపాణిధవళచామరానిలవిలోలబలభిన్నీలాలకజాలకుండును ప్రచండ గుదివిచండిలమార్తాండమండలమండితపూర్వపర్వతసార్వభౌమరామణీ యకవిచిత్రపద్మరాగప్రభాభాసమానకోటీరవిలసన్మూర్ధభాగుండును స

శృంగారరసశృంగాటకాయితశంఖచక్రగదాఖడ్గశార్ఙ్గాయుధోపేతుం
డును విద్యుద్వల్లికావేల్లితప్రావృషేణ్యపయోవాహాభ్యజాంబూనదాం
బరడంబరాంచద్దివ్యమంగళవిగ్రహుండును ననంతానంతసుశ్రీ శేషాహి
రాజమానుండును ననంతకోటికందర్పసౌందర్యరేఖావిమోహనుండును
ను దిక్కామినీకుచస్తబకకాశ్మీరహారకలాపాయమానయశోవిహారుండును
ను జయవిజయనందసునందాదిసేవితుండును నగుచు లక్ష్మీధరాకాం
తాసహితుండై, 248

సీ॥ శ్రీసముద్రమానసక్షీరవారాశిసు
ధాకరుం డసురేంద్రభీకరుండు
సంతతాశ్రితమానిసంతానచిత్తాబ్జ
రంజనుం డంహోవిభంజనుండు
బహుబలోగ్రహజలగ్రహవిగ్రహేంభేంద్ర
పోషణుం డతులవిభూషణుండు
నిరుపమవరదానవిభవహేలయాంగిక
కల్పకుం డురగరాట్తల్పకుండు
కమలసంభవభవముఖాద్యమరలోక
నాయకుండు భుక్తిముక్తిప్రదాయకుండు
ప్రకటభువనత్రయత్రాణభవ్యగుణప
రాయణుండైన యాదినారాయణుండు 249

వ॥ కట్టెదుటం బొడఁగట్టిన, 250

గంగ విష్ణుమూర్తిని స్తుతించుట

కం॥ చెలియులపిండును దానును
జలజేక్షణ భక్తివినయసంభ్రమముల నిం
పలరార మ్రొక్కి ముందట
నిలిచి తగం గేలుమోడ్చి నిశ్చలమతితోన్ 251

వ॥ దేవాదిదేవుండైన యమ్మహాదేవు నిట్లని స్తుతించె, 252

సీ॥ నీలమేఘముఁ బోలు నిగిడిన కొండలు
  [illegible] పుంజగుడాలు
 [illegible] పీగు
  [illegible]
జడదాగలకొలంబు [illegible]
  పచ్చనివన్నియపచ్చడంబు
రక్కసులను గాలుచక్కి కన్నెమవాలు
  [illegible] టిప్పట్టువాలు
 [illegible] పట్టి
 [illegible]
 [illegible]
 [illegible] నమున 253

ఉ॥ పచ్చనిపట్టు [illegible] యుక్
బచ్చని [illegible] యుక్
బచ్చని [illegible] లబల్గొ [illegible] ల్యూనక్
బచ్చని [illegible] దక్," 254

కం॥ అనివినుతిం చెడిపుత్రిః
గనుగొని నెమ్మది నపారకరుణదలిర్పన్
దనయంకపీఠమున నిడి
కొని శ్రీనారాయణుండు గొబ్బున వేడ్కన్॥ 255

క॥ చెక్కిలి ముద్దిడి మెల్లన । నెక్కుడు కన్నీరుఁ దుడిచి యింపలరఁ గురుల్
చక్కఁగ నొనరిచి యిట్లనె। "నక్కట యోపట్టి! యేలె యూ [illegible] ంబొందన్॥

ఉ॥ రాజకుమారమన్మథుఁ డరాతిభయంకరుఁడై నశంతనుం
[illegible] జదలిర్ప నీ (హిమశిలోచ్చయ) సన్నికటోర్వి సీమకున్
రాజితలీల వేటతమి రాఁగలఁ డెల్లి, నటేగుదెంచి వి
భ్రాజితపత్రపుష్పఫలపల్లవభాసితవృక్షవాటిన్॥ 257

క॥ తన [illegible] స్థలి
కనుపమ [illegible] [illegible]
మణి [illegible] [illegible]
[illegible] కుమారీ!॥ 258

ఉ॥ కన్నియ! నీవు నాన్నృపశిఖామణితో సతమైనకూరిమిన్
వెన్నెల చంద్రుడుంగలిసి పెల్లుశుతలీలఁ జెలంగుచా మ్రువన్
జెన్నలరంగఁ దాపి పిరిఁజెంది తగం బొలుపొందు చెల్వునన్
వన్నియ కెక్కఁగల్గడి నవశ్యము సమ్మఁగదమ్మ! నెమ్మదిన్॥" 259

వ॥ అని బ్రాహ్మణలో ముజ్జగంబులుగల మింటితెరువరిమొజ్జ ముద్దుపట్టిం బుజ్జగించి యంతర్ధానంబునొందె" ననినవిని తదనంతరకథావిధానం బెఱింగింపుమనుటయు, 260

క॥ శ్రీలక్ష్మీభూసిళా! [illegible] భవ్యసుశీలా!
నీలవిశాలపిసిల [illegible] ! [illegible]॥ 261

సీ॥ అవిరాజకా [illegible]
[illegible] సనా [illegible] !
అవిపక్షభేదిని [illegible] !
[illegible] నగిపూంత!
అవిరాజదివ్యాంబ [illegible]
[illegible] !
అవిజయాపహారధా [illegible] ! [illegible]
యవిజయసహింత [illegible] !
అవిబుధాబోధకావ్యయాత్మానుభావ!
అవికలజ్ఞానయోగి మనోబ్జభృంగ!
అవిరళానంద నిత్యసౌఖ్యానుభూత!
అవిల [illegible] ! 262

పంచచామరము॥ మురాసురాద్యమృత్యు దోరుగ్రభూరిదోరసిద్వయా!
ధరాధరాధిరాడ్విరాట్సుధారధైర్యబంధురా!
దరాజరార్వరాజభృత్సుధాయశోధురంధరా!
చరాచరాకరోదరప్రశస్తసంస్తులాద్భుతా! 263

ఇది శ్రీమద్వేంకటేశ్వరకరుణాకటాక్షసంప్రాప్తకవిత్వ విద్యావిచిత్రా
పస్తంబసూత్ర హారితసగోత్రపవిత్ర వెంకటనరసయామాత్యపు
త్రాన్నమరాజాన్వయపయః పారావారసంపూర్ణపూర్ణి
మాసుధాకర సకలగుణరత్నరత్నాకర విద్వజ్జన
విధేయ రమణయనామధేయప్రణీతంబయినశం
తనురాజచరిత్రంబను మహాప్రబంధంబు
నందుఁ దృతీయాశ్వాసము.



శ్లో॥ నదేవః పుండరీకాక్షో నచదేవ స్త్రిలోచనః, నదేవో దేహరూపోవా నదేవ శ్చిత్రరూపకః॥ అకృత్రిమ మనాద్యంతం వేదనం దేవ ఉచ్యతే। అజ్ఞాతశివతత్త్వానాం సాకారాద్యర్చనంస్మృతం॥ యోజనాద్వ్యస్యశక్తస్య క్రోశార్థ్వా పరికల్ప్యతే। అని యోగవాశిష్ఠమందు సాకారాద్యర్చనము మందాధికారులఁగూర్చి చెప్పఁబడియున్నది. కూర్మపురాణము, శ్లో॥ నిర్విశేషంపరంబ్రహ్మ సాక్షాత్కర్తుమనీశ్వరాః। యేమందా స్తేనుకంప్యంతే సవిశేషనిరూపణైః॥ పాంచరాత్రము, శ్లో॥ నతేరూపం నచాకారో నాయుధాని నచాస్పదం। తథాపిపురుషాకారో భక్తానాంత్వం ప్రకాశసే॥ శివాగమము, శ్లో॥ యతీనాం మంత్రిణాంచైవ జ్ఞానినాం యోగినాంతథా। ధ్యానపూజానిమిత్తంహి ధనం గృహ్ణాతిచేచ్ఛయా॥ సూతసంహిత, శ్లో॥ మార్గాణాంయేనిరుద్ధాంశా వేదాంతేనవిచక్షణాః। తేపిమందమతీనాంచ మహామోహావృతాత్మనాం॥ వాంఛామాత్రానుగుణ్యేన ప్రవృత్తా సంసుధార్థతః।దర్శయిత్వా తృణంమర్త్యో ధావంతీంగాం యథాగ్రహీత్॥ దర్శయిత్వాతథాతేషా మిదంపూర్వంమహేశ్వరః। పశ్చాత్పాకానుగుణ్యేన దదాతిజ్ఞానముత్తమం॥...రూపంతుద్వివిధంప్రోక్తం చరం చాచరమేవచ। చరం సన్న్యాసినాంరూప మచరం మృణ్మయాదికం॥ ఈమొదలగుబహుప్రమాణములవలన నీశ్వరున కుపాసనయం దాలంబనములు కనఁబఱుపఁబడియున్నవి- శ్లో॥ మాయా హ్యేషామయాసృష్టా యన్మాంపశ్యసి నారద! సర్వభూతగుణైర్యుక్తం నైవంమాం జ్ఞాతుమర్హసి॥ అనుస్మృతికూడ మాయాధీనవిగ్రహముం జెప్పుచున్నది- ఈస్మృతి యంతర్యామ్యధికరణమందుఁ బరమేశ్వరునకుమాయాధీనవిగ్రహమున్నదనువంశమునకుఁ బ్రమాణముగా శంకరాచార్యులవారిచే నుదాహరింపఁబడియున్నది- ఇట్లే కేనోపనిషత్తునందుఁగూడ దేవతలముందర బ్రహ్మ తే

జోరూపముగఁ బ్రాదుర్భవించెననియు సత్యాద్యులతో సంభాషణచే సెననియు నున్నది. ఇంతతోఁ బ్రమాణప్రదర్శనాయాసముచాలును. అనేక శ్రుతిస్మృతిపురాణభాష్యాదులంబట్టి "నతస్యప్రతిమా అస్తి" యను శ్రుతికిని మూర్తిసద్భావపరతచేతనే వ్యాఖ్యానముచేయుట యుచితముకాని మూర్తినిషేధపరతచే వ్యాఖ్యానముచేయుట యుచితము కాదు. కనుక నీశ్రుతిచేఁ బరమేశ్వరునకు మూర్తినిషేధ మెట్లు చెప్పవలెనో చక్కఁగ నాలోచించుఁడు. నిజముగ నాలోచించిచూడఁగా నీ శ్రుతికి వాస్తవమగునర్థము విద్వాంసులకు స్పష్టముగనే యున్నది. అయినను బరముఖవిధానార్థమై ప్రౌఢవాదముచే నీశ్రుతికి నాచేనిట్టి వ్యాఖ్యానము చేయఁబడియున్నది. కేవలబుద్ధిబలముచేతనే వ్యాఖ్యానముచేయునెడల నీవిధముగనే తమతమబుద్ధులకొలఁది శ్రుతులు కర్థము మార్పవచ్చును. అందువలనఁ బ్రకరణోపబృంహణాదికమనుసరించియే శ్రుత్యాదులకు వ్యాఖ్యానముచేయవలెను. సంప్రదాయముమార్పుట కొఱకును బరులు చెప్పినయర్థము నిర్మూలమగుటవలన నెప్పుడుఁ గ్రహింపఁదగినది కాదని తెలియఁజేయుటకొఱకును నిట్లు వ్యాఖ్యానముచేసితిని. కనుక నధిక లేఖనముతోఁ జాలును. ప్రతిమార్చకులు శిష్టులు కారని యేది వ్రాయఁబడెనో యదియు ననాదరణీయమే. దానివివరించెద. ఎట్లు స్వచ్ఛమగుశంఖము గాజుగాచకామిలాదిరూప నేత్రదోషముగల వారికి శంఖము పచ్చనని జ్ఞానముగలుగునో యట్లు శాస్త్రోక్తావశ్యకర్మాచరణశీలురగు శిష్టులయందును బ్రతిమార్చనాదివిద్వేషదోషావిష్టాంతఃకరణులకు నశిష్టత్వజ్ఞానము కలుగుట న్యాయ్యమే. ఎంతవఱకు కట్టినేత్రదోషముపోదో యెంతవఱకు శంఖమందు శుక్లత్వమును స్వజ్ఞానమందు భ్రాంతిత్వమును నెట్లు తెలియఁబడదో యట్లనే యెంతవఱకంతఃకరణయందుఁ బ్రతిమార్చనావిద్వేషదోషముపోదో యంతవఱకు

ప్రతిమాద్యర్చనాపరులయందు శిష్టత్వమును దెలియఁబడను. అట్లుగాని చో యజంతేసాత్వికాదేవాన్ మొదలగువానిచే సత్వగుణకార్యమగు దేవపూజయు సాత్వికులగు తదనుష్ఠాతలును నెందునిమిత్తము నిందింపఁబడుదురు-తదనంతరము

శంకరాచార్యచరణులచేతను బ్రాహ్మోక్తదేవతారూపమగు కర్మము చేయఁబడినదని యంగీకరింపవలెను. అంతియేకాని యాదిత్యమంబికాంవిష్ణుమిత్యాదిశ్లోకోక్తదేవతార్చనరూపమగుకర్మము చేయఁబడలేదు- అట్లు ప్రమాణములును గనఁబడుటలేదు.

అనుపంక్తులు కనఁబడుచున్నవి-ఇదియేమిటో? ఇతఁడా కాలమందుండియుండెనా? లేక శంకరాచార్యులవారెప్పుడైన నతనితో నేనిట్లు చేసితినని చెప్పియుండిరా? లేక యేదైన నొకగ్రంథమందు నేను బాచద్వారపాలకోపాసన చేసితినిగాని యాదిత్యమంబికాంవిష్ణుమిత్యాదిశ్లోకోక్తపంచాయతనపూజ చేసియుండలేదని యాచార్యులవారిచే వ్రాయఁబడియున్నదా? లేక శాస్త్రిగారికతీతానాగతజ్ఞానమున్నదా? ఆలాగుననగానిచో శంకరాచార్యులవారిది చేసిరిదా రిది చేయలేదని నిర్భీతిగానెట్లు చెప్పును-అంగీకరింపఁదగినదేయని యవధారణాపూర్వకముగ విధించుచున్నాఁడు-ఈవిషయమై విధాయకమేమనివిచారించుచో నేమియుఁగానఁబడదు-ఒక కామశాస్త్రిగారివాక్యమే కానఁబడుచున్నది- కనుక తుషావఘాతతుల్యమగు నసారగ్రంథపుఁబరిశీలన మిఁకఁ జాలును.



శుద్ధపత్రిక.

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
౧	౧౭	పొవు	**పోవు**
౩	౭	ఙ్జియా	ఙ్జీయా
౬	౧౫	ననియు	నని
౮	౧౪	నప్రశస్త	నప్రసక్త
	౧౫	మిందలి	మందలి
	౨౨	యోంగి	యోగ
౭	౯	బృంహాక	బృంహణ
	౧౧	బృంహాక	బృంహణ
౧౨	౨౫	పూపా	పూజా
౧౩	౧౨	బ్రాహ్మణులకే	బ్రాహ్మణాదులకే
౧౪	౧౫	హార్ద్రి	హార్ద
౧౫	౨౫	వైదికుల	వైదికులన
	౨౬	యినట్లు	యిట్లు
౧౬	౧౬	కిృంది	క్రింద
	౨౩	తదిందృగ్ం	ఇదిందృగ్ం
౧౮	౨౪	దాశిను	దాసీను
౧౯	౫	సూర్యాంభిక	సూర్యాంబిక
	౮	విష్ణ్వీశ	విష్ణ్వీశ
౨౫	౬	పాృపువంతి	ప్రాప్నువంతి
	౧౪	మామీ	మామి
	౨౧	సమర్ధోశి	సమర్ధోసి
౨౬	౮	వ్రాయబడె	వ్రాయఁబడె
౨౭	౨౫	కొకశే	కీకశే
౨౯	౧౮	హిత్వార్చాని	హిత్వార్చాం
	౧౯	బుధ్వా	బుధ్యా
౩౦	౧౩	వరకు	వఱకు
	౨౫	శనక్తె	శనక్తై
౩౧	౨	దిశంతి	దిశంతీ
	౪	రూపమునిచే	రూపముచే
	౧౪	బ్రతర్ధ్వాధి	బృతర్ద్వాధి.
	౧౮	కావున	కావునఁ
౩౨	౩	శోత్కర్ష	శివోత్కర్ష
	౪	యందు	యందుఁ
	౯	పష్ఠుత్తర	పష్ఠ్యుత్తర
	౧౧	స్వయతేస్తదా	స్వయతేస్తథా
	౧౨	ప్రతిష్టాత	ప్రతిష్ఠాత
	౧౯	దశస్వవి	దశస్వపి
౩౪	౩	కర్మాది	కర్మాధి
౩౫	౮	బ్రాణోస్నత్వ	బ్రాణాస్నత్వ
౩౬	౩	గాడపాద	గౌడపాద
	౫	కాసి	కాని
	౨౮	నప్రతీకేనవా	నప్రతీకేనహి
౪౧	౬	స్వన	స్వస
౪౨	౨౨	స్మృతీర్ధానుసార	స్మృత్యర్ధానుసార
౪౩	౨౬	వాదిత్యం	వాదిత్వం
౪౪	౧౨	సత్యస్య త్వాకారక	సతస్య త్వాది.
౪౬	౧౯	వ్రాశిన త్వాకారక	వ్రాసిన త్వాది
౪౮	౧౩	బ్రంహ్మ	బృంహ
	౨౩	శ్మశ్రుత్యాది	శ్మశ్రుత్వాది
	౨౫	మాయా	మాయాధీన

యని మనలమనసోదరులు ప్రశ్నింపక పోరు. వారి ప్రశ్నకు సమాధానమేమన? నాఁటి శాస్త్రవిహితముకాక యెట్లు వేడుకగా జరుపఁబడుచున్నదో యట్లె యీనాఁడు గర్భాధాన సంస్కారముకూడ వేడుకగ జరుపఁబడుచున్నది. వేడుకగాఁ జేసికొను పనులకు వధువు బాలికగానున్నను ప్రౌఢగానున్నను నొక్కటియె. దాన హానియేమియును లేదు. అట్లుకాదు? యిప్పటి యీయాచారమునుబట్టి పూర్వకాలమున నైదవనాఁటి రాత్రి గర్భాధానము జరుగుచుండెడిదని సాధింపఁ బ్రయత్నింతురా? అట్టులేని శాస్త్రములకంటె నాచారములు బలవత్తరములని మీరిక నమ్మెదరని తోఁచెడిని. వేదశాస్త్రానుసక్తమై శిష్టులచే నాచరింపఁబడిన యాచార మాదరణీయమగును. కాని వేదశాస్త్రవిరుద్ధమై శిష్టులచే నాచరింపఁబడినను దురాచార మాదరణీయముకానేరదు. కాన మీరుచెప్పిన యాచారము ఖండితమగుచున్నది. ఎట్లన, మేమింతవఱకుఁ జూపియున్న శ్రుతిస్మృతిసూత్రవాదముల ననుసరించి బ్రాహ్మణులలో రజోదర్శనానంతర వివాహములు వ్యర్థములైనట్లు తేలినది. అప్పుడయిదవనాఁటిరాత్రి గర్భాధానము చేయుటకుఁదగినకన్య యెక్కడలభించును? తగినకన్య లభింపనిచో నాచారమెట్లుజరిగియుండును? జరిగినదనుకొందమన్నను నాయాచారముపడిపోయి వేడుకగా మాఱుటకుఁ గారణమేమి? ఆ వేడుక లెప్పుడుప్రారంభమైనవి? ఒకవేళ నాయాచారము మహమ్మదీయులు మనదేశముపై దండయాత్రకు వచ్చినపుడు పడిపోయి వారిబలాత్కారములకు వెఱచి వేడుకగామాఱినదని కొందఱు చెప్పుటలేదా? యని యందురా? ఇందులకు సమాధానము "బాల్యవివాహములు మహమ్మదీయబలాత్కారజన్యములా" యను శీర్షిక క్రింద నిందె విస్తరించియున్నాము. కాన నటఁజూడనగు. పోనిండు; వాదమునిమిత్తము మనయొప్పుకొనుచున్నట్లు తొల్లి రజోదర్శనానంతరవివాహములున్నవనియు, నైదవనాఁటి రాత్రియే గర్భాధానము జరుగుచుండెడిదనియు నది మహమ్మదీయ బలాత్కారమున వేడుకగా మాఱినదనియు నమ్మినను నిదియు నిరాకరింపఁబడుచున్నది. అదేమన వివాహదీక్ష నాలుగుదినములుగాని యైదుదినములు కాదు. ఐనను నది యుపరరాత్రి యందు జరుపఁబడుచున్నది. అపరరాత్రియనఁగా రాత్రియొక్క చివరమూడవభాగము. రాత్రి యిఱువదిగడియలు దాఁటినపిదప ననియర్థము. ఆసమయము గర్భాధానమునకుఁ దగినకాలము కాదని వేఱ వచింపవలయునా? ఇట్లుచెప్పిన నావెంటనె మనసోదరులు మరల నది గర్భాధానము కాదేని నావెంటనే పొన్నువేసి యందు వధూవరులఁ గూర్చుండఁబెట్టి గర్భాధానమునందువలెనే సత్సంతానముగలుగవలయుననెడి ఋగ్వచననిచయముతోఁ గూడిన ఫలదానముల నిప్పించుచున్నారు. అదేల జరుపవలయును దీనింబట్టి పూర్వము గర్భాధానము నాలవనాఁటి రాత్రియో లేక యైదవనాఁటి రాత్రియో జరుగుచుండెడిదని ప్రతివాదము చేయకమానరు. ఇవి యన్నియు శాస్త్రోక్త కర్మలు కావు. స్త్రీలుచేసెడి వేడుకలు. వానినిఁ జేయుటవలనఁ బ్రత్యవాయములేదు. వేడుకలు చిన్నగానున్న వధూవరులకు జరిపినను విరు

ద్ధములుకానేరవు అటులేని నాపాస్వమీఁద వధూవరులుగూర్చుండగా నడుమనొక వస్త్రపుటుయ్యెలనమర్చి యందొకబొమ్మనుంచి బాలుఁగా నయించినట్లుతలంచి జోల పాటలుమున్నగునవి పాడుచున్నారు. కానఁ బూర్వకాలమున నాఁటిరాత్రినే గర్భాధానముజరుపఁబడి సంతానముగూడఁగలిగెడిదీయాచారమున్నట్లు తోఁచుచున్నది. లేనిచో యీ యాచారమెందులకువచ్చెనని కొందఱు ప్రశ్నించుచున్నారు. ఇవియు స్త్రీలుకావించెడి యుత్సాహకార్యములుకాని రజోదర్శనానంతరవివాహములను బోధించునవికావు. యీవాదమును మన మంగీకరించినయెడల నిప్పుడు సాధారణముగా గర్భవతులైనయువిదలు తొమ్మిదిమాసములునిండిన వెనుకఁ బ్రసవించుచున్నారు. కాని గర్భాధానదినమందే యారాత్రి తెల్లవారునప్పటికే ప్రసవింపవారు కానరారు. కానఁ బూర్వకాలమున వివాహమునాఁటి కాకన్య తొమ్మిదిమాసములగర్భముకలదనియును గర్భిణిని వివాహమాడుచుండెడివారనియుఁ జెప్పవలసివచ్చును. అప్పుడు పూర్వకాలాచారమిప్పుడాచరింపవలయునన మనము గర్భిణీస్త్రీలకే వివాహములు చేయవలసివచ్చునుగదా. దీనికి మనసోదరు లంగీకరింతురా? అంగీకరింపరు. అంగీకరింపలేని సమాధానమేమని చెప్పుదురు? పూర్వకాలమున సద్యోగర్భమునఁ బుత్రులు జనించెడివారని పురాణములవలన వినుచున్నారము. కాన గర్భాధానమునాఁటి రాత్రినే సంతానముకలియుండునని సమాధానముఁ జెప్పెదరా? అటులేని సద్యోగర్భమునకును తొమ్మిదిగడియలకాలము కావలయునని పురాణములు చెప్పుచున్నవి. ఇప్పుడా ప్రసవకాలము లేకయే యొకగంటలోపల బిడ్డపుట్టినట్లు పాటలఁ బాడుచున్నారు. ఇదెట్లుపొసఁగును? వాదమునకై దానిఁగూడ నంగీకరింతము. ఆపుట్టినబిడ్డ కొయ్యబిడ్డయేకదా. అటులేనిఁ బూర్వకాలమున రజోదర్శనానంతరవివాహములవలనఁ బుట్టిన బిడ్డలు కొయ్యబిడ్డలని యీయాచారమువలనఁ దోఁచుచున్నది. దీనిఁజూచియే మన పూర్వులు రజోదర్శనానంతరవివాహములనుమాని బాల్యవివాహములను స్థాపించుకొనియుందురు. సెబాస్! వహ్వా; ఇటువంటియుక్తులనుజూపికదా సూత్రములను మనసోదరులు సమన్వయింపవలసినది? ఇంక వారివాదముజయించుట కేమికొదవ! ఈమాటలటేమికాని, రజోదర్శనానంతర వివాహములు సర్వథా సూత్రనిషిద్ధములని గౌతమధర్మసూత్రములోని యీ "ప్రదానంప్రాగృతోః॥ వ్యా॥ "ఋతుదర్శనాత్ప్రాగేవదేయా॥ గౌ॥ "అప్రయచ్ఛన్ దోషీ" వ్యా॥ తస్మిన్ కాలేఽప్రయచ్ఛన్ పిత్రాదిర్దోషవాన్ భవతి" అను వచనముతో జయభేరి సాటింపఁబడుచున్నది. అనఁగా ఋతుమతియగుటకుఁ బూర్వము కన్యాదానము చేయవలసినది. అట్లు చేయనిచోఁ దండ్రి మొదలగువారు దోషులగుచున్నారని యీవానికర్థము. ఇట్లుండఁగా మన సంఘసంస్కారప్రియసోదరులు రజస్వలావివాహములు సూత్రవిహితములని వాదించుటకంటె లోకాపకారకార్యము మఱియొకటికానరాదు.

సంస్కర్తలు రజస్వలావివాహములు పురాణేతిహాస విహితములని సాధించిరా ?

లేదు. వారిలో వారు గూర్చుండి రజస్వలావివాహములు పురాణవిహితములని యూరక చెప్పు కొనుచుండురే కాని పురాణములను జూచినపాపము వారు నెన్నఁడును గొంటియుండ లేదు. అదెట్లన బ్రహ్మపురాణోత్తరభాగమందు సూర్యునకును సూర్యపుత్రిక యగు విష్టికిని సంవాదరూపముననున్న 95 వ అధ్యాయమును జూడుఁడు. అందు సూర్యునికి ఛాయయనుభార్యయందు శనైశ్చరుఁడను పుత్త్రుఁడును విష్టియనుకూఁతురు నుదయించి నట్లును నందు విష్టి భయంకరమైన వికారరూపము కలదియై యుండుటచే సూర్యుఁ డాకూఁతునకు వివాహముఁ జేయఁదలంచి యెవ్వని కెవ్వని కీయఁ బ్రయత్నించినను వాఁడు వాఁడెల్ల దానిని వివాహమై మే మేమి సుఖపడఁగలమని ప్రశ్నింపఁగా దినకరుఁడు దిగులుపడియుండుట కని వికారవతియైనను వివేకనిధియగు విష్టి తనతండ్రియగు విభాకరునికడకు వచ్చి దుఃఖించుచు నిట్లు చెప్పెను. “బాలా మేవపతే యస్తు దద్యాత్కన్యాం సురూపిణీం, సకృతార్థో భవేల్లోకే నచ దుష్కృతవాన్భవేత్, ॥ యతు సంవత్సరాదూర్ధ్వం యావన్నదశమాత్యయః, తావ ద్వివాహః కన్యాయాః పిత్రా కార్యః ప్రయత్నతః;... ఏతచ్చేదన్యథాకుర్యాత్పితాస నిరయీ నదా” బాలిక గానున్న కన్యనే యందగాడు గుకరుని కిత్తండ్రియిచ్చునో యతఁడు లోకమునందుఁ గృతార్థుఁడగుచున్నాఁడు. లేని చో నతఁడు దుష్కృతుఁడు నాలుగువత్సరములపైఁ బదివత్సరములలోపలఁ దండ్రిచేఁ గూఁతునకుఁ బ్రయత్నపూర్వకముగా వివాహము చేయఁదగినది. యితరవిధముగాఁ జేసినయెడ నాతఁడు నరకమునుబొందుచున్నాఁడని యర్థము. ఈ చెప్పినది వివాహము చేసికొనవలసిన బాలికయే మఱి, పూర్వకాలమున మన బాలికలు తమకు బాల్యవివాహమే చేయవలసినదని గూఁ తెకున్నఁ దండ్రులకు హితకరముగ నిప్పుడని యుఁ జెప్ప యుండఁగా మన సోదరులు పూర్వకాలమున రజస్వలావివాహములే యున్నవని వాదించుటఁ జూడ వారు పురాణములఁ జూడలేదని వ్రాయుటకు సంశయింపవలయునా? కలసి ఇఁ తియకాదు. ఆ సూర్యపుత్రి యేయీడున బాలికకు వివాహము జేయుటయు ఓటి మో చెప్పియున్నది. అది వినుఁడు. “యావల్లజ్జాం నజానాతి, యావత్క్రీడతి పాంసుభిః తావత్కన్యా ప్రదాతవ్యా నో చేత్పిత్రో రధోగతిః,, సిగ్గు నెఱుఁగవఱకు గుజ్జెనగూళ్ళ, యెంతవఱకు దుమ్ముతో నాడుకొనుచుండునో యంతకులోపలనె కన్య దానము చేయఁదగినది. లేనిచోఁ దలిదండ్రుల కధోగతిఁ బట్టించును,, అని యర్థము. భవిష్యత్పు రాణము 182 వ అధ్యాయమునందు వివాహవిధిఁ గూర్చి సూర్యుఁ డనూరునితో నిట్లు చెప్పుచున్నాఁడు “పితుర్గేహే తు యాకన్యా రజః పశ్యత్యసంస్కృతా! పతంతి పితరస్తస్య కన్యాపద్వృషలీభవేత్, యస్తు తాంవరయేత్కన్యాం బ్రాహ్మణో జ్ఞానదుర్బలః అశ్రా దేయ మపాంక్తేయం తంవిద్యాద్వృషలీపతిం,, అనఁగా నేకన్య తండ్రియింట నవివా

పితృగృహముననుండి రజస్సును గనుచున్నదో యా మాతాపితరులు పతితులగుచున్నారు. ఆమె వృషలియగుచున్నది. అవృషలిని జ్ఞానసర్వలుండైన యేబ్రాహ్మణుఁడు వివాహమాడునో వాఁడు శ్రాద్ధమునందు భోక్తృత్వమున కనర్హుఁడును, అపాంక్తేయుఁడును, వృషలీపతియు నగుచున్నాఁడని తెలియవలయును. పురాణములందిట్టివచనములు వేనవేలుకలవు. గ్రంథవిస్తరభీతిచే విడిచి యితిహాసవచనము నొక్కదానిని గనఁబఱచెదము. చూడుఁడు సంప్రదాయమాన్యమని సకలజనులచేఁ బొగడ్తనుగాంచుచున్న భారతమునందు “సప్తసంవత్సరాదూర్ధ్వం వివాహస్సార్వవర్ణికః । కన్యాయాశ్చ్యవతే రాజన్! అన్యథాధర్మగర్హితః॥” అని విస్పష్టముగ వ్రాయబడియున్నది. దీనివలన నేఁటి కాలమైన వివాహము సమస్తవర్ణములవారికి కాదగినదనియు గన్యకకు నదియే ప్రశంసనీయమనియు నితరమొకవిధముగా (రజస్వలకు) వివాహముఁ జేయుట ధర్మమునకు విరుద్ధమనియుఁ దెలియవచ్చుచున్నది. ఇంకను దేవీభాగవతాదిగ్రంథము లీబాల్యవివాహములను బలపఱచుచున్నవి. వానిని గ్రంథవిస్తరభీతిచే వదలితిమి.

దేవయానీనిర్ణయము.

వీరు పురాణేతిహాసములలో రజస్వలావివాహములు నిషేధింపఁబడినవని చెప్పియున్నారు. అటులేని యెడల నా పురాణేతిహాసములు రజస్వలావివాహములు జరిగినట్లు చెప్పుట విరుద్ధము కాదా? అగును. అయిన దేవయానియను బ్రాహ్మణకన్య రజోదర్శనానంతరవివాహము గావించుకొనిన ట్లీదిగువనుదాహరించిన పద్యమువలనఁ దెలియవచ్చుచున్నదని చెప్పుచున్నారు. “ఉ॥ నీవును బ్రహ్మచారివి వినీతుఁడ వేనును గన్యకన్ మహీదేవకులావతంస! రవితేజ! వివాహము నీకు నాకు యుక్తభావజశక్తి నైనయది పన్నగ నన్నుఁ బరిగ్రహింపు సంజీవనితోడ శుక్రు దయచేయుము నాకుఁ బ్రియంబు నావుడున్॥”

ఇందును “నీకును నాకును యుక్తము భావజశక్తిని వివాహమైన” దని దేవయాని కచునితోఁ జెప్పినట్లున్నది. దేవయాని రజస్వలయై ప్రాయములోనుండనియెడ మన్మథశక్తిచే నీకును నాకును యుక్తమగు వివాహమైనదని యెట్లు చెప్పును? చెప్పనేరదు. దేవయాని బ్రాహ్మణుఁడగు శుక్రుని కూఁతురు. కాన పూర్వకాలమున రజస్వలావివాహము లాచారములోనున్నవనుట కింతకంటె నిదర్శనమేమి కావలయును? అని ప్రశ్నించుచున్నారు. ఇందులకు సమాధానము-శుక్రుఁడు మహాపండితుఁడు-వివేకనిధి, అతనికూఁతురు దేవయాని. ఆమె వివేకవతియనుటలో నబ్బుర మేమియు లేదు. విజ్ఞురాలగు దేవయాని బాల్యమున (8, 10, ఏండ్లలోపల) నీపాటిమాటలు చాలకాలమునుండి తనతోఁ

హీనత్వమునొంది రజస్సును గనుచున్నదో యా మాపితరులు పతితులగుచున్నారు. ఆమె వృషలియగుచున్నది. అవృషలిని జ్ఞానదుర్బలుండైన యేబ్రాహ్మణుండు వివాహ మాడునో వాఁడు శ్రాద్ధమునందు భోక్తృత్వమున కనర్హుండగును, నపాంక్తేయుండగును, వృషలీపతియు నగుచున్నాఁడని తెలియవలయును. పురాణములం దిట్టివచనములు వేనవేలుకలవు. గ్రంథవిస్తరభీతిచే విడిచి యితిహాసవచన మొక్కదానిని గనఁబఱచెదము. చూడుఁడు పంచమామ్నాయమని సకలజనులచేఁ బొగడ్తనుగాంచుచున్న భారతమునందు "సప్తసంవత్సరాదూర్ధ్వం వివాహస్సార్వవర్ణికః। కన్యాయాశ్శస్యతే రాజన్! అన్యథాధర్మగర్హితః॥" అని విస్పష్టముగ వ్రాయబడియున్నది. దీనివలన నేడేండ్లపైని వివాహము సమస్తవర్ణములవారికి కావలసినదనియు గన్యకకు నదియే ప్రశంసనీయమనియు సతియోక్తముగా (రజస్వలగ) వివాహముఁ జేయుట ధర్మగర్హితమనియుఁ దెలియవచ్చుచున్నది. ఇంకను దేవీభాగవతాదిగ్రంథములు బాల్యవివాహములను బలపఱచుచున్నవి. వానిని గ్రంథవిస్తరభీతిచే వదలితిమి.

దేవయానీనిర్ణయము.

వీరు పురాణేతిహాసములలో రజస్వలావివాహములు నిషేధింపఁబడినవని చెప్పుచున్నారు. అట్లయిన వారల నా పురాణేతిహాసములు రజస్వలావివాహములు జరిగినట్లు చెప్పుట విరుద్ధము కాదా? అగును. అయిన దేవయానియను బ్రాహ్మణకన్య రజోదర్శనానంతరవివాహము కావించుకొనినట్లిదిగువనుదాహరించిన పద్యమువలనఁ దెలియవచ్చుచున్నదని చెప్పుచున్నారు. "ఉ॥ నీవును బ్రహ్మచారివి వినీతుఁడ వేను గన్యక నుమహాదేవకులావతంస! గవితేజ! వివాహము నీకు నాకు ముక్తభావజశక్తినైన యిది యన్నఁగ నన్నుఁ బరిగ్రహింపు సంజీవనితోడ శుక్రు దయచేయుము నాకుఁ బ్రియంబు నావుడున్॥"

ఇందును "నీకును నాకును ముందు భావజశక్తిని వివాహమైన" దని దేవయాని కచునితోఁ జెప్పినట్లున్నది. దేవయాని రజస్వలయై ప్రాయములోనుండనియెడల మన్మథశక్తిచే నీకును నాకును ముందె వివాహమైనదని యెట్లు చెప్పును? చెప్పనేరదు. దేవయాని బ్రాహ్మణుఁడగు శుక్రుని కూఁతురు. కాన పూర్వకాలమున రజస్వలావివాహము లాచారములోనున్నవనుట కింతకంటె నిదర్శనమేమి కావలయును అని ప్రశ్నించుచున్నారు. ఇందులకు సమాధానము- శుక్రుఁడు మహాపండితుఁడు- వివేకనిధి, అట్టివాని కూఁతురు దేవయాని. ఆమె వివేకవతియనుటలో నబ్బురమేమియు లేదు. విజ్ఞానవతిగు దేవయాని బాల్యమున (8, 10, ఏండ్లలోపల) నీపాటిమాటలు చాలకాలమునుండి తనతోఁ

కలసిమెలసి! తాఁబెట్టినయన్నమునుగిని తనజనకునికడఁ జదువుచున్న కచునితో మాట్లాడఁగూడదా? మాట్లాడుటకు సమర్థతచాలదా? ఈమాత్రపుమాటలు మాట్లాడుటకు రజస్వలయైయుండవలయునా? ఉండవలయునని విధిగాఁ దలఁపవలయునా? అవసరములేదు. ఈవిషయమున సర్వమునితలంబునకు కిరీటమగు సూర్యపుత్రియగు పిష్టి చరిత్ర చాలినంత సాక్ష్యమైయున్నది. ఇందులకు నొకటియొక చిన్నకథను విన్నవించి యీ విషయమును ముగించెదము. తొల్లి నప్పయ్యదీక్షితులవారు దాక్షిణాత్యపండితుల నెల్లఁ దనపాండిత్యాతిశయమున నోడించి యుత్తరదేశస్థపండితుల నోడింపవలయునను నుద్దేశమున నవద్వీపమునకుఁజని యచటి పండితసార్వభౌముఁడైయున్న రత్నఖేటదీక్షితులనివాసమునకు వాదభిక్షార్థమై యరిగెను. ఆరత్నఖేటదీక్షితు లాయుదయమునఁ గాగ్రాంతరమునఁ బరసగ్రామమున కరిగియుండిరి. అపుడు రత్నఖేటదీక్షితుల యనుంగారాఁకూఁతురెనిమిదేండ్ల బాలికామణి వాకిలినిలుచుచు నప్పయ్యదీక్షితులవారిని మీరెవ్వరు? ఎక్కడనుండివచ్చితిరి? అని ప్రశ్నించెను. అపు డప్పయ్యదీక్షితులవారు తాను దక్షిణదేశపుఁబండితుఁడననియు స్వదేశపండితమండలిని జయించి యుదీచ్యపండితాఖండలుఁడు రత్నఖేటదీక్షితుఁడుకలఁడనివిని వారికడ వాదభిక్షనుగోరి వచ్చితిననియు స్వచరిత్ర వినిపించెను. ఆపలుకువిని విస్మయముగొని యాచిలుకలకొలికి తన మృదుమధురగంభీరభాషణములఁ దనతండ్రిప్రభావము నాశుకవితతో నిట్లువర్ణించినది.

" విపశ్చితామపశ్చిమే వివాదకేళిపశ్చిలే
సపత్నజిత్యయత్నమేవ రత్నఖేటదీక్షితే
బృహస్పతిః క్వ జల్పతి ప్రసర్పతి క్వ సర్పరా
డసన్ముఖశ్చ షణ్ముఖ శ్చతుర్ముఖోపి దుర్ముఖః"

యత్నములేకయే శత్రువులజయించు రత్నఖేటదీక్షితులు పండితసముఖమున వివాదకేళినిశ్చలుఁడై యుండఁగనని బృహస్పతి మాట్లాడు టెక్కడ? సహస్రఫణి చలించు టెక్కడ? షణ్ముఖచతుర్ముఖులు విముఖులుకావలసినదే'' యని దీనియర్థము. ఈపద్యమునువిని యప్పయ్యదీక్షితులవారు వాదమునం దాశవదలి వెనుకకుమరలిరని యీకథ పెద్దలవలన వినియున్నవారము. ఇట్లుండగాఁ గవిశిఖామణియగు కవీంద్రునికూఁతురు దేవయాని కచునితో "నీకును నాకును మున్ను భావజకేళినయిన యది'' యని చెప్పినంతమాత్రమున దేవయానికి రజోదర్శనానంతర వివాహము జరిగినదని చెప్పుట యితిహాసవిరుద్ధమని వచించుటకు సందియములేదు. సంస్కృతాంధ్రభారతములయందు నెచ్చటను వివాహమునకుఁ బూర్వము రజస్వలయైనట్లు మనసోదరులొక వచనమైనను జూపియుండలేదు. కాన మనసోదరులవాద మసంగతమని తెలియవచ్చినది.

దేవహూతివివాహము.

మనసోదరులీసతీమణి బ్రాహ్మణకన్యయనియు, నీమెను [illegible] రజోదర్శనానంతరమున నీమెతండ్రియగు స్వాయంభువు కర్దమునకు బ్రాహ్మణునకిచ్చి పరిణయము గావించినటుల భాగవతమున వర్ణింపఁబడియున్నదనియుఁ గాన పూర్వకాలమున రజస్వలావివాహములు బ్రాహ్మణులయందుఁ బ్రాముఖ్యముగా జరుగుచుండెననియు వచించుచున్నారు. ఇంతకంటె విరుద్ధకథ సృష్టి నెందు నుండదు. శ్రీమద్భాగవతము తృతీయస్కంధమున శ్రీమహావిష్ణువు కర్దముని తపస్సునకు మెచ్చి ప్రత్యక్షమై "సదేహవిప్రరాజర్షిః కన్యే మానవి శీలరూపగుణా ఆయాస్యతి దిదృక్షుస్త్వాం పరశ్వో ధర్మకోవిదః" "ఆత్మజామసితాపాంగీం వయశ్శీలగుణాన్వితాం, మృగయంతీం పతిం దాస్యత్యనురూపాయతే ప్రభో", యను వాక్యమును జెప్పియున్నాఁడు. ఇందులకు శ్రీమదాంధ్రమహాభాగవతమున "ప్రజాపతిపుత్రుండును సమ్రాట్టును నయిన స్వాయంభువమనువు బ్రహ్మావర్తదేశమునందు సప్తార్ణవమేఖలా మండితమహీమండలంబుఁ బరిపాలించుచున్నవాఁ డమ్మహాత్ముం డపరదివసంబున నిందులకు శీలరూపయను భార్యాసమేతుండై భర్త్రృకామయగు కూఁతుం దోడ్కొని భవదీయ సన్నిధికిం జనుదెంచి నీకు ననురూపవయశ్శీలసంకల్పగుణాకరయగు తనపుత్రిం బరిణయంబు గావించునని యున్నది. దీనింబట్టి మనసోదరులతలంపు కొంతదీరినను ప్రధానవాదభాగము నశించుచున్నది. అదేమన? ఇందు దేవహూతి "అనురూపవయశ్శీల" యని చెప్పుటచే వివాహము నాఁటికి వయస్సు వచ్చియున్నదని తెలియవచ్చినను "బ్రహ్మావర్తదేశమును బాలించు స్వాయంభువమనువు కూఁతురు" అని చెప్పబడుటచే దేవహూతి బ్రాహ్మణకన్య, యని మనసోదరులు చెప్పినమాట కూలఁబడునని [illegible]పడుచున్నది. రాజకన్యకలకు రజోదర్శనానంతర వివాహములు జరుగఁగూడదని వాదించువారెవరు? పోనిండు. వాదమునిమిత్తము దేవహూతి బ్రాహ్మణకన్యయని కొంచెముకాల మంగీకరించి యామె కెన్నియేండ్లకు వివాహమైనదో విచారించుకొందము. మనసోదరులు వధూవరుల వయస్సునుగూర్చి ముచ్చటించునపుడు వరునిప్రాయములో మూడింట రెండుభాగములు, అనఁగా నిరువదినాలుగేండ్లు పురుషునకున్నప్పుడు పదియారేండ్లు పడతికి నుండవలెనని చెప్పుచున్నారు. దీనింబట్టి కర్దమునివయస్సులో మూడింట రెండుభాగములు దేవహూతికి నుండవలెననుట నిశ్చయమేకదా. ఇపుడు వివాహమునాఁటికిఁ గర్దమునికి వయస్సెంతయుండినదో తెలిసికొనవలసియున్నది. ఇందునుగూర్చి భాగవత తృతీయస్కంధమున 21 వ అధ్యాయమున "ప్రజాస్సృజేతి భగవాన్ కర్దమో బ్రహ్మణోదితః సరస్వత్యాం తపస్తేపే సహస్రాణాం సమాదశ" దీనికి వేఱుగ మేము అర్థము వ్రాయుటకన్న నాంధ్రభాగవతములోని పద్యమును వ్రాయుట యుచితమని తలఁచి యీ దిగువ దానిని వ్రాయుచున్నారము. "ధీరగుణుఁడు సరస్వతీతీరమునందుఁ బదిలి పదివేలదివ్య వత్సరము లొలిఁదపము సేయుచు నొకనాఁడు జపసమాధి

నుండి యేకాగ్రచిత్తుఁడై నిండు వేడ్క,, దీనింబట్టి కర్దముఁడు పదివేలదివ్యసంవత్సర ములు తపస్సుచేసినతరువాత శ్రీమహావిష్ణువుప్రత్యక్షమై నీకోరినప్రకారము సంతాన మునకుఁదగినసతిని దేవహూతియనుదానిని స్వాయంభువమనువు తెచ్చి నీకు వివా హముచేయునని చెప్పియున్నాఁడు అట్లే జరిగియున్నది. కర్దముఁడు పదివేలదివ్యసంవ త్సరములు తపస్సుఁజేసియున్నాఁడు. సంతానార్థియై తపస్సునకుఁ బోవుటకుముందు గ ఇరువది సంవత్సరములైనను బ్రాయముండవలయునుగదా. అప్పుడాయనకుఁ బదివేలయిరు వది సంవత్సరముల ప్రాయమువచ్చినమీఁదఁ బరిణయమైనట్లు నిశ్చయమగుచున్నది. దేవహూతి యాకర్దముని కనురూపవయస్కయని చెప్పఁబడుటచే నామె కాయువేల యారువందల యెనుబదిసంవత్సరములు వివాహమునాఁటి కున్నట్లు స్పష్టమగుచున్నది. ఓహోహో! మన పెండ్లికూఁతు రింతయనురూపమైనప్రాయములోఁ బరిణయము గావించుకొనుచున్నది. బళీ! బళీ! మన సోదరు లాయువేల యారువందలయెనుబది సంవత్సరముల పంచి ప్రౌఢావస్థలోనున్న తమబిడ్డలను స్వాయంభువమనువు దేవహూతి కిఁజేసినట్లు చేయవలసినదే. ఈ ప్రౌఢలకుఁ దగినప్రాయములోనున్న కర్దమునివంటి జామాతలను సంపాదింపవలసినదే. ఇట్టి జామాతలు వరశుల్కములకోఁ బనిలేకయే సంభ వింపక పోదుగా? ఇటువంటి ప్రౌఢవివాహములు మనసోదరులు చేయుచుండఁగాఁ జూచిసహింపలేక పూర్వాచారపరాయణు లాక్షేపించి కాని వారిని మూర్ఖులారా! ద్వి పాదపశువులారా! యని సంబోధించి వ్యాఖ్యానములు చేసినను లోపములేదు.

లోపాముద్రాపరిణయము.

ఈవిషయమునుగూర్చి మనసోదరులలోఁ గొందఱు తెలుఁగు భాగవతములోనున్న "అదిలోపాముద్రయను నామంబుతో యౌవనంబునుదాల్చి కన్యకాకౌతుకంబునొ ప్పుచున్నంత" అను వాక్యముంగని యందు లోపాముద్ర యౌవనంబును దాల్చినపిదప నగస్త్యుని వివాహమాడినట్లు వర్ణింపఁబడియున్నది. లోపాముద్ర బ్రాహ్మణకన్య, కావునఁ బూర్వకాలమున రజస్వలావివాహములు జరుగుచుండెడివని వాదింప మొదలిడి యున్నవారు, ఈపండితంమన్యులు తాముప్రమాణముగాఁ గైకొన్న వచనమును బూర్ణముగాఁజదివి యందలియర్థమును గ్రహించియుండినచో లోపాముద్ర బ్రా హ్మణకన్యయని వాకొనియుండరు. లోపాముద్ర క్షత్రియకన్యకాని బ్రాహ్మణ కన్యకాదు. మాఱుగా మనసోదరులిచ్చిన వచనమునకు "అగస్త్యుండు తనతపశ్శక్తిం జేసి పుత్రకాముఁడయిన విదర్భరాజునకుఁ గూఁతుంబుట్టించిన నది లోపాముద్రయను నామంబుతో...... వెలిఁగి యౌవనంబుదాల్చి రూపవతియై......యొప్పుచున్నంత"

అని చెప్పఁబడియున్నది. దీనింబట్టి లోపాముద్ర విదర్భరాజపుత్రికగని తెలియవచ్చి నది. క్షత్రియకన్యను గాంధర్వవిధి ననుసరించి బ్రాహ్మణుఁడు వివాహమాడఁదగు ననియు నట్టివివాహములు పూర్వకాలమున జరుగుచుండెడివనియు నిదివఱకె యంగీకరించి యున్నారము. కాని లోపాముద్రవివాహము మనసోదరులవాదమున కుపకారక మే దియుఁ జేయఁజాలదు కాని యిందొకవిశేషము తెలియుచున్నది అదేమన అగస్త్యుఁడు పుట్టి పెరిఁగి నైష్ఠికుఁడై తపస్సుచేసి దానివలన మహిమ నార్జించి యెప్పటికిని వివాహే చ్ఛలేక విరక్తుఁడై విహరించుచుండఁగ నితనిపితరులు "ఆర్యా! మేము నీపితరులము. నీవు బ్రహ్మచారివై యధికనిగ్రహముచే సంతతిఁబొందక తపంబుఁ జేయుచున్నవాఁడవు. అది కారణంబుగ మాకుఁ బుణ్యగతిలేదు. ఇఁకనైన నీవు పరిణయమంది సంతానంబుఁ బడయు ము. మేము పుణ్యగతిఁ బడయుదుమని యిట్లు చేయుదువని" యగస్త్యుండుగ్రతపశ్శక్తిం జేసి విదర్భరాజునకుఁ గూఁతురుగ లోపాముద్రనుఁ బుట్టించి యామె యౌవనంబుఁ బొందిన పిదప వివాహమాడినట్లు కలదు. మనసోదరు లీదృష్టాంతమునుఁ గొనినపుడు తాము ను తపశ్శక్తిచేఁ బెండ్లికూఁతుండ్రఁ బుట్టించి వారు యౌవనమునుఁ బొందినపిదప వివాహ మాడవలెనని తేటఁబడుచున్నది. అట్లు మనసోదరులు వివాహమాడుచుండిన మన మెదుగాడుదమేని యది నిషిద్ధమనుటకు సందియములేదు. చూచితిరా! మనసోదరు లెటువంటిదృష్టాంతములతో రజస్వలావివాహములను స్థాపింపఁదలఁచియున్నారో! వారికృపాకన మొకసారి చిలికించినఁ జంద్రరేఖావిలాపమువంటిగ్రంథములు వేదములు గను, గోపము నెగఁజిమ్మిన వేదము చంద్రరేఖావిలాపముగను మాఱుచున్నవి. దాని కేమి కాని మనసోదరులు చెప్పినట్లు పురాణేతిహాసములుకాని యెందలికథలుకాని రజ స్వలావివాహములను బోధించుచున్నవనుసంగతికిఁ బ్రమాణసద్భావమని చెప్పనొప్పను.

ఇంతవఱకు మేము విన్నవించినదానింబట్టి దేవయానికి రజస్వలావివాహము జరిగి నట్లు భాగవతమునఁ దెలియవచ్చుటలేదనియు. దేవహూతిలోపాముద్రలు రజస్వలలైన పిదప వివాహితలైనను వారు క్షత్రియకన్యలు గాన వారివివాహములు శాస్త్రవిరుద్ధములు కావనియుఁ దెలియవచ్చినది. ఒకవేళ వాదమునిమిత్తము దేవయానీ దేవహూతిలోపా ముద్రలను బ్రాహ్మణకన్యలనుగా నంగీకరించి వీరికే కాక మఱికొందఱు మహర్షుల కన్యల కుఁ గూడ రజోదర్శనానంతర వివాహములు జరిగినట్లొప్పుకొనినను నిప్పువివాహకర్మము సంస్కరించుటకు వలనుపడదు. అదేమనెదరా! మహర్షులు తామాచరించియితరుల నా చరింపుఁడని చెప్పినపని మనకు గ్రాహ్యముకాని వారాచరించియితరుల నాచరింపవలదని చెప్పినపని మనకుస్వీకరణీయ మెన్నటికిని గాదు. మఱియు వారాచరించకపోయినను నితరుల నాచరింపుఁడని చెప్పినపనియు మన కుపాదేయమై యగుచున్నది

కం॥ వా(ణియు) వశి(నియు)మాత్రిణి
మాచుగదండిని(యు మొదలుమతి)యాత్మసఖుల్
గా నిలిచి సేవఁజేతురు
సానుమదుద్భవ ! మహేశసతి ! లలితాంబా!
క॥ చంచ దసంఖ్యాన్వితముగు। కాంచనగర్భాండచయముగల్పించుట
పోషించు టండచుడ నీదే।(యంచలవేదముఁబ వల్కవా)లలితాంబా
కం॥ శర్వాణి! సాధుపోషణి! సర్వాగమవేద్య! దేవసన్నుత! త్రిజగ
న్నిర్వాహక! పరమేశ్వరి! పర్వేందుముఖి! హిమాద్రిభవ! లలి॥ 53
కం॥ పాకాసురారి విబుధా నీకంబు నిరంతరంబు నీదయచేఁగా
కేకరణిఁ(బ్రోవఁ)గలఁడో కోకిలనిభవాణి! చక్రకుచ! లలితాంబా!॥
కం॥ మునునీ(పిశి!),కృపారస
మొనరం(గన)కుంట(చేత)మూర్ఖుండగు ద
క్షునియజ్ఞము భంగక్రియ
గనుటకుఁగారణముగ లైఁగద లలితాంబా!॥ 55
కం॥ అటుపిమ్మట హిమవంతుని
యుటజంబునసంభవించి యుగ్రునిఁజేరన్
బటుతప మొనరించి నని
(న్నెటులనువర్ణింపనేర్తునే) లలితాంబా!॥ 56
కం॥ హరు నభినవలీలారతిఁ
బతినయమై కార్తికేయు బలోత్కమరునిఁగా
గుతిమీఱఁబడసి దైత్యులపహరణంబొనరింపఁ బంపితౌ లలి॥ 57
క॥ తారకనామక దైత్యుని। మారణమొనరించె నీకుమారుఁడు బళి, నీ
వారయఁగ వీరమాతవు।గా రంజిల్లితివి యీజగతి లలి॥ 58
క॥ శ్రీమద్వాణీలక్ష్మీ। నామంబులునీవెకా ఘనాఘనకచ! నిన్
వేమాఱెన్నఁగఁజాలను। సోమార్ధశరీరి! నిత్యసుఖ! లలి॥ 59
క॥ నీచరణాబ్జంబులుమదిఁ। బ్రాచుర్యతఁగొలిచికాదె బ్రహ్మాదులుమో
క్షాచరణస్థితినొందుట। వాచంయమిపోష! దైత్యవధ! లలి॥ 60

క॥ నీచారిత్రము లెన్నఁగ। వాచస్పతిమారతాతవరులకు నేని వా
గ్గోచరమగునే తలఁపఁగ। శ్రీచంద్రానన! కృశోదరీ! లలి॥ 61

క॥ గురుకరుణా! వరుణాలయ!। నిరుపమగుణసాంద్ర! ధీరనిర్జరవరదా!
సురుచిరగాత్రపవిత్రా!। కరమర్థి నినుఁ గొల్తుఁగద లలి॥ 62

క॥ నిను నిత్యము సేవించిన। జనములకిహపరము లొసఁగ సమధికదక్ష
త్వనయత్వములన్ భాసిలు। ఘనమేచకదేహా! ముక్తికర! లలి॥ 63

క॥ శీతాద్రిజాత! సుగుణస। మేతా! కల్మిషవి(ఘా)త! పద్మపదజలరు
ట్పూతాఖిలలేఖవ్రజ। నేతా! (జగదంబ) కొల్తు నిను లలి॥ 64

క॥ ఘ(నము) లగు దైవముల కెల్లను ముఖ్యముగ నీవె కావిలాసవతీ! నే
నిను సేవించితి విద్యా। ధనములు చేకూర్పవమ్మ తగ లలి॥ 65

క॥ నిను నమ్మిన సకలార్థము। లను నొందఁగఁజేయదమ్మ సంకిలి లేకి
ట్లని శ్రుతిసూక్తులు వినమే। దాక్షాయణి! నిను సాటెవరు లలి॥ 66

క॥ ప్రతిసంధ్యాకాలంబునఁ। గుతుకంబలరారనిప్పు గురుతరపీఠ
స్థిత (నయి తమి) నుందువు శివహితవాఁగి నిర్జరులకోర్కు లిడ లలి॥

క॥ వాణీ! విలసద్భంభర, వేణీ! (పాడుదుపుగాదె వీణఁగొని మేల్)
వేణుపుశతముఖుఁడును హరి, రాణియుఁ దాళంబులూన రహిం లలి॥ 68

క॥ కమలేశుఁడు మద్దెలఁగొన। సుమహితవాద్యంబు సేయ)సొంపుదనరసీ
రమణుఁడు నాట్యము సల్పును విమలమతిన్ వేడ్కఁ దాదివిఁ లలి॥

క॥ వీణాధరపాణి! మణీ, శోణాధరబింబ! త్రిపురసుందరి! (శివుమేల్)
రాణీ! వాణీముఖ! గైర్వాణీస్తుతచరణకమల! సదలలి॥! • 70

క॥ శృంగారవతి కళావతి। మంగళవతి గౌరి సర్వమంగళ యనుపే
ళ్ళం గొప్పఁజెంది జగముల। సంగతిగాఁ బొగడఁబడిన సతి లలి 71

క॥ భండాసుర ముండాసుర। చండాసురముఖ్యదైత్యచయఖండనస
ద్భండనశౌర్యవిజృంభణ! పండితగణపోషణాద్రిభవ! లలి॥ · 72

క॥ సకలాగమములకును మూ।లకథావిధ్యుక్తమీవె లక్షితవేదాం
త కలౌఘము నిన్ బొగడున్। ప్రకటితమాణిక్య(ముకుట) వతి లలి॥

॥ భూస్థలిలో(నెవఁడైనను) నీస్తుతియందాస్థగలిగి నిత్యంబును దా

వాఁ స్తవము గఁబఠియించినఁ బ్రస్తుతమే పూజ్యుఁడగును రమాలలి॥ 74

క॥ లలితాసహస్రనామం। బులు పాడి మొదల్ప ఫలము మోదము మదినిం
బొలయఁగఁ బల్కెడవినుము। కలిదోషనివారణంబుగద లలి॥ 75

క॥ సర్వ (గద) ప్రశమనము। సర్వారిహరంబు మృత్యుసంహారణంబుఁ
స(ర్వార్థహారంబును)। సర్వజ్వర (శమన) మగుచుఁ జను లలి॥ 76

క॥ పాత్రంబగు (త్వత్స్తోత్రసు) పుత్రకులై పెట్టి జనులు పుత్రాన్వితులై
శాత్రవజయ మొందుదురు ఇవి ప్రఖ్యాతిసరోరుహా! భువిఁ లలి॥ 77

క॥ గంగాదిసర్వ (సమ్యగ)లం ప్రోక్షిత దివ్యతీర్థ ఫలంబగుఁ గాశిఁ
గంగాధరకోటి ప్రతిష్ఠాపన ఫలంబెసఁగు లలి॥ 78

క॥ మేటిప్రయాగయులఁ। గోటిసుఖంబులును గోటిగోదానంబుల్
సూటిగ నల్పనఫలములు। ధాటిగఁ జేకూరుఁగద సదా లలి॥ 79

క॥ ఎడపని సజ్జలభూమిఁ నడబావులు కూపములును నునువగు చెఱువుల్
వడఁద్రవ్వించిన సత్ఫల। మడఁగక కల్గుఁగద పఠనమున లలి॥ 80

క॥ వారసిద్ధిభక్తింబున। గోరిక చేసిన్న మిడిన గురుఫలము బ్బుఁ
నారెకుని నామంబులు। గోరిమనఁబఠన సేయుఁగను లలి॥ 81

క॥ ఇలఁబంచమహాపాతక। ములనుం (రు)వచ్చుదోషములు కడకేగుఁ
లలితా జెపియుట చును। బలికిం మాత్రము నిక్కృపఁ లలి॥ 82

క॥ శ్రీదేవి జపము నిత్యము। భూదేవకులుండు నల్పఁ బునరావృత్తి
ఐశ్వర్యదశ మొదఁడెందును। నిదమునే సుగుణశాలిని! లలి॥ 83

క॥ దారిద్ర్యము ఁచి శ్రీసతి। గౌరవమున సతినియింటఁ గాపురముండుఁ
గోరిక లెల్లఫలించును। వారసిద్ధాంతమిది శివా! లలి॥ 84

క॥ బాహుజుఁడు తాఁ బఠించిన। సాహసమున శత్రుజయుఁడై సకల
ధరఁ, సాహసియై యేలును హరి। వాహన! శివకాంత! సత్యవతి! లలి॥

క॥ ధరఁబల్లెనాఁటిసీమఁ। పరమార్జమపాటిపూర్ణ వాసియు మఱియు
న్గరణము శాండిల్యముని। శ్వరగోత్రుఁడనంగ వెలయు సతి! లలి॥ 86

క॥ గురుతరతం గెడవంశా। భరణము లక్ష్మీనృసింహపండితు నర్ధాంగిరమా
నరసాంబికకుఁ। వరతనయులు నల్వు రమృతవాగ్లలితాంబా! 87

క॥ అంగన లక్ష్మీపతియును। సుదతియు సుబ్బారాయసూరివిధేయుం
డౌ మంగరాజు కృష్ణుం డానందగిరిని మంత్రివరుడు నా లలి॥ 88

క॥ నే నామకృష్ణకవిని। నీరజనయన(గుణాళి) సన్నుతియంబుగ నా
చానుభూతిఁ గృతిసల్పితి। హారంబుగఁ జేకొనుమిది శివా! లలి॥ 89

క॥ గ్రామము శ్రీన్యాయ (శ్రీనర)ధామునకుఁ గ్రేంది యొట సుధాకరమౌళిన్
బ్రేమఁ బ్రతిష్ఠించినఁ బూ। జాపాలన లయగల శ్రీలలితా! లలి॥ 90

క॥ నడిమి ద్రుతకీఁ బగునవ। బడమర దిశఁ జేరగా నెనుబాదియొకటియుం
బంచిరిగఁ బ్రదక్షిణించితి నేఁ। గనుముగఁ (జలంబుగలుగను) లలి॥ 91

క॥ హలాహలాబ్దాబులు గగన। శీర్షిణిబ్రాహ్మ్యాంర్వారలునుశ్రుత్యబ్దంబుల్
మాసముగ నలుబదినాలుగు। గా నోపారిన వేళఁ గృతినిగను లలి॥ 92

క॥ అనఘంబగునీశతకం। బనుదినమును బఠియించు నుతికర్తుండగు చుఁ ధన
ధాన్యసుతపశుప్రజ। కనకాదులవృద్ధినొందుఁగద లలి॥ 93

క॥ ఘనమగునీశతకము వ్రాసినఁ జదివిన వినిన సర్వశ్రేయంబులు రో
గనివారణమును దారి। ద్ర్యనివారణముగను నీధరన్ లలి॥ 94

క॥ ఇది సర్వవేదసంహిత। మిది శాస్త్రపుస్తకరత్న మిది విబుధోక్తం
బిది వాచంయమివందిత। మిది సకలార్థసేవ్యమే లలి॥ 95

క॥ శ్రీవిద్యోపాసకుల। భావలయమునందునుండు పుణ్యాత్ముల కే
నావేళ నమస్కృతులం। గావించెద వేంకటలక్ష్మిఁగన లలి॥ 96

క॥ శ్రీలలితా శ్రీలలితా। (శ్రీలలి(తయనం)చు వాక్ప్రసిద్ధిగ నెపుడున్
వాల్లాయము గాఁ బల్కుము। శ్రీలలితా (ప్రాపవట వె) శ్రీలలి॥ 97

క॥ మును పార్వతీంగిశతక। మును గౌరీపరిణయంబు మొదలగుకృతులన్
ఘనముననిడుచు యుచు। తనుప్రశంసిత లోకపూజితా! లలి॥ 98

క॥ విష్టపములకెల్లను శివవిష్ణుండును తండ్రియును నిపువేడ్క జననివై
శిష్టులరక్షణసేయుచు। దుష్టులశిక్షింపుచుండుదువు లలి॥ 99

క॥ హరిరాజ(ఋషి)భూధర। కరిరాజకిరీంద్రులుండు కాలమువఱకీ
వరశతకము తిరముగు నీకరుణను విఖ్యాతమౌఁగను లలి॥ 100

ఉపోద్ఘాతము



ఈ శివానందలహరీ లలితాంబాశతకముల రచించిన తంగెడ రామకృష్ణకవి మోర్జమపాడునామకగ్రామవాస్తవ్యుఁడు-మోర్జమపాడు "లక్షణంబులెఱింగి లలిఁ గవిత్వముచెప్ప నల్లమోర్జమపాడె యలఘుసాక్షి" యని యిటీవలఁ బలనాఁడు కవిత్వమున కునికిపట్టగుటను దెలియఁజేయుచున్న యది-పల్నాడు పూర్వము కవితాకన్యక కత్యాశ్రయము నుట కప్పకవి పల్లెనాటివాఁడగుటయే ప్రబలసాక్ష్యము-శ్రీనాథుఁడు పల్లెనాటివాఁడుగాకున్నను జరమదశయంతయు నిందే వెళ్లించి స్వీయ నిరర్గళకవితాధార నెల్లెడలం బ్రసరింపఁజేసియుండుటయు మొదటినుండి కూడఁ బల్లెనాడు కవితాసమృద్ధికలిగి యలరారుచున్నదనుటకు ముఖ్యకారణమై యున్నయది-శ్రీనాథుఁడు, అప్పకవి, పాటిబండమూర్తిరాజు మున్నగుమహాకవులీపల్లెనాటనే తమనివాస మెక్కువకాలము చేసియుండుటచేఁ గ్రమముగాఁ దదభ్యాసన ప్రవృద్ధమైవచ్చుచుండుటయు నిటీవల నీరామకృష్ణయ్యగారే ప్రౌఢకవియైయుండుటయు నేర్పడినది-ఈయన వసుచరిత్ర మనుచరిత్ర రాఘవపాండవీయాద్యాంధ్రకావ్యములఁ గంఠస్థములఁ జేసి యాంధ్రమందు నిపుణమైనసాహిత్యము సంపాదించియున్నవాఁడు-ఇంతకుమున్ను గౌరీపరిణయాది బహుగ్రంథములరచించి ప్రచురింపించియుండెను-బహుకాలముక్రింద యౌవనావస్థయందే ప్రకృతగ్రంథముల రచించియుండెగాని యవి ముద్రితములుమాత్ర మైయుండలేదు-ప్రకృత మిక్కిలికుమారుఁడగు నరసింహారావుగారును గొంచెమించుమించు పితృసమానులై యీగ్రంథముఁబ్రచురించుటకుఁ బ్రో

త్సాహ మొనరించినందున మాపత్రిక కివియు నొకపాటి యలంకారము లుకావలసివచ్చినవి-ప్రకృత మక్కవి వార్ధక్యదశలోనుండియో యేమొ స్వాయముగనే సవరించుకొనమి సాధ్యమైనంతవఱ కీపుస్తకములయం దలి స్ఖాలిత్యముల దిద్దవలసిన భారము నేనే వహింపవలసినవాఁడనైతిని- సంస్కృతమునుండి మార్పఁబడిన గ్రంథమై యాదలి భావమునే యిముడ్ప వలసివచ్చినందునఁ గొందఱ కంత రసవంతములుగాఁగనుపట్టకున్నను ధారాశుద్ధిగలకవిత్వమనుటకుమాత్రము సంశయము లేదు-ఏతాదృగ్గ్రం థరచనాకుశలురగు సీరామకృష్ణయ్యగారిని గవిత్వప్రియులై తత్ప్రచుర ణ మొనరింపించిన తత్కుమారుఁడు నరసింహారావుగారిని దదిష్టదైవ మగు గౌరీమనోహరుఁ డాయురారోగ్యైశ్వర్యములిచ్చి రక్షించుఁగాక.

జానపాటి పట్టాభిరామశాస్త్రి.

ప్రధానపోషకులు

శ్రీ శ్రీ జగద్గురు విరూపాక్ష స్వాములవారు

• రాజా కోటగిరి వెంకటకృష్ణారావు బహాదరు కుమార జమీందారుగారు, గంపలగూడెం.

సహాయులు

తుమురుకోటి నరసింహారావుగారు, తిరుమలగిరి.

గొల్లపూడి వేంకటసుబ్బారావుగారు బెజవాడ

ఉకుమళ్ళ గోపాలరావుగారు, కరణం, అమిదీపురం

ఉల్లగంటి వీరరాఘవరావుగారు, మక్తాదారు, ఆనేపురం

శ్యామావంతుల వెంకటేశ్వరరావుగారు తహశీల్‌దారు-జగితాల

సాకుంట శంకరరావు దేశపాండ్యాగారు-జగితాల

పట్టివర్ధనం సీతారామరావుగారు-వకీల్-కంభంమెట్టు

ఈనెల సొమ్ముచెల్లించిన చందాదారులు

1 ఆకిళ్ల శేషశాస్త్రిగారు-కుంకలకుంట
2 సరస్వతిభట్ల శాస్త్రులుగారు-నెల్లికుదురు
3 లక్ష్మీరాజు వెంకటసుబ్రహ్మణ్యంగారు-క్రోసూరు
4 జ్యోశ్యుల రామబ్రహ్మముగారు-ఫారెస్టు రేంజిక్లార్కు-క్రోసూరు
5 రాయుకంటి హనుమయ్యగుప్తగారు. వైశ్యసమాజపు సెక్రటరి-సికింద్రాబాదు
6 అద్దూరు సీతారామశాస్త్రిగారు-ఇల్లిందల
7 మంచికంటి వెంకటరామయ్యగారు-కంట్రాక్టరు-గుడిపాడు
8 పురిగెళ్ల వెంకటశాస్త్రిగారు-రంగశాయిపేట
9 నేలనూతుల వెంకటసుబ్బయ్యగారు-ఈమని.

అభినవసరస్వతి

పత్రికాధిపతి జానపాటి పట్టాభిరామశాస్త్రి.

ఇది యొక మాసపత్రిక - ఇందు ప్రాచీననవీనాంధ్ర ప్రబంధములును, నాటకములును, విమర్శనములును, విద్యావిషయిక మతవిషయిక వ్యాసములును, ప్రకటింపను. ప్రాజ్ఞసమ్మతములగు తాత్కాలిక వ్యాసములవలన గలుగు నానందము గాక చందాదారులకు 2-3 అపూర్వగ్రంథము లలవడును. చందా సంవత్సరమునకు రు 2

ఈ కార్యస్థానమున వెలకు దొరకు పుస్తకములు.

1	అళ్వయాచార్యవిజయము	... ...	0
2	కరిణీకోద్ధారిణి (పూరెళ్ల వీరభద్రకవి)	... ...	0-
3	వాసంతికా పరిణయము	... ...	0
4	కంసవధము (ఇవి రెండు నాటకములు)	...	0
5	చమత్కారమంజరి (సింహాద్రి వెంకటాచార్యులు)	...	0
6	ఫిరూసాతుకీరగురుపరంపర	... ...	0-
7	నీతిగీతులు (సుమతి శతకమునకు సంస్కృతము)	...	0-
8	విశ్వబ్రాహ్మణశబ్దఖండనము, బ్రాహ్మణశబ్దవిచారము	...	0-
9	విగ్రహారాధనఖండనఖండనము.	... ...	0
10	చిత్తూరిజిల్లా తీర్పువిమర్శనము (పత్రికాధిపతి)	...	0-
11	సంగదోషము (సంగదోషముచే బట్టుదలవదలని యోగుల చరిత్ర దెలుపు నొకచిన్న పద్యరూపముగు కథ	...	0-
12	వీరభాగవతము (ముదిగొండ వీరభద్రకవి)	...	1-4
13	పులిందావివాహము (పత్రికాధిపతి)	...	0-4-
14	గురిగింజ, వత్సలనీతిశతకము, వ్యాసనిష్కాసనము, పిష్టపేషణము		0-4-
15	శివానందలహరి (తంగెడ రామకృష్ణకవి)	...	0-4-
16	లక్ష్మీవిలాసము (రాయసము వెంకటపతి)	...	0-4-
17	నర్సారావుపేట శతావధానము (తిరుపతి వెంకటీయము)	...	0-3-
18	పశ్యాంపశ్యాం ,,	...	0-2-
19	పశ్యశబ్దవిచారము ,,	...	0-2-0
20	పురశ్చరణము ,,	...	0-2-0

 కావలయువారలు సొమ్ముపంపిగాని వి. పి. ద్వారాగాని ఈ క్రిందివారికి వ్రాసి తెప్పించుకొనవచ్చును.

జానపాటి పురుషోత్తం, సబ్ ఎడిటర్

జానపాడు, పిడుగురాళ్ళపోష్టు, గుంటూరుజిల్లా.

శివానందలహరి శుద్ధపత్రిక.



పుట	పంక్తి	తప్పు	ఒప్పు
25	9	వేన	తేన
	15	న్చరణము	చ్చరణము
	17	ద్రాక్షా	ద్రక్షా
26	10	తూజ	తూర్యజ్య
	19	ప్రాయత్సత్సు	ప్రాయస్సత్సు
	8	మృదంగహాతా	మృదంగవహూతా
	16	జాయ	జాయా
27	15	జనే	జానే
	5	రక్షో	దక్షో
28	5	ల్లని	ల్గని
	7	ర్ధ్వాన	ర్ధ్యాన
	11	విధాసుత్యే	విధాసుతే
	17	ఆదా	ఆద్యా
	22	నుండువిద్య	నుండునవిద్య
29	26	టేటుసం	టేటులం
30	17	సువర్గ	సువర్ణ
	28	బ్రహ్మణో	బ్రాహ్మణో

లలితాంబాశతకపు శుద్ధపత్రిక.



పుట	పంక్తి	తప్పు	ఒప్పు
1	13	ముదం	మదం
	20	కోదండ	శరాసన
	21	చాంపేయ	సుచంపక
2	2	సర్వో	సర్వ్వో

	11	ఝోంకృతి	ఝాంకృతి
	17	విధుధర	విధువిధుధర
3	7	సురచిర	సురుచిర
	11	నీనుదురు	నీనునుదురు
	13	పార	వార
	16	ద్ఘుర	ద్ధుర
	22	త్రిలోచని	త్రిలోచనీ
4	15	సమంజ	సమంజస